





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 2 ఆగస్టు 2025


# సూర్య కథనానికి స్పందన



◆ ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు
◆ పుల్కల్ లో ఫర్టిలైజర్స్ పై రైతులు ఫిర్యాదులు ఇవ్వడంతో తనిఖీలు

మిగతా 7లో

## బెజ్జంకి మండలంలో ఆకస్మికంగా తనిఖీలు
### : జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని బెజ్జంకి మండలంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం 10.15 అయిన కూడా స్టాఫ్ నర్స్ లక్ష్మీ, అటెంటర్ తప్ప ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి సమాజానికి రాని రోజుల్లో కంప్లైంట్ రాసి డిఎం అండ్ హెచ్ ఓ కి పంపించి సమయానికి రాని వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మండలంలో పలు గ్రామాల్లో ఏఎన్ఎం సిబ్బంది ఫీలింగ్ కి వెళ్లారని తెలుపగా ఇతర అధికారులతో ఫోన్ మాట్లాడి ఎంక్వైరీ చెయ్యాలని తెలిపారు. కుక్క కాటు ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ వైద్యం బాగా చేస్తున్నారా సమయానికి వస్తున్నారా అనే విషయాలను ఆరా తియ్యగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని నివారణ ఇంజక్షన్ వేయాలని నర్సుని ఆదేశించారు. అటెండర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మిగతా 8లో

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం
### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

✦ వెల్దుర్తి మండలం 385 నూతన రేషన్ కార్డులు, 1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు
✦ ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




మిగతా 5లో

## గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం
### : పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

■ గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు
■ నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం
■ ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులువినియోగించుకోవాలి




మిగతా 8లో

# గౌడన్నకి ఎమ్మెల్యే పల్లా భరోసా



చేర్యాల మెజర్ న్యూస్: చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన మెరుగు నర్సింహులు గౌడ్ నిన్న తాటి చెట్లు ఎక్కుతూ ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కింద పడి వెన్నుముఖ కి గాయం అయ్యింది విషయం తెలుసుకున్న జనగామ నియోజవర్గ శానససభ్యుడు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ లో నర్సింహులు గౌడ్ గారిని పరామర్శించారు ప్రమాదం జరిగిన విషయాన్ని అడిగితెలుసుకున్నారు గౌడ వృత్తిరీత్యా అనుకోకుండా జరిగే ఇలాంటి సంఘటనలు బాధాకరం అని బాధపడొద్దు ధైర్యంగా ఉండాలని అవసరం ఐతే మరింత మెరుగైన వైద్య0 కోసం నిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సంబంధిత వైద్యులతో తను మాట్లాడి చికిత్స అందిస్తానని భరోసా కల్పించారు.

# 3న,గజ్వేల్లో వికలాంగుల సన్నహక సమావేశం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 3నా గజ్వేల్లో వికలాంగుల సన్నహక సమావేశానికి హాజరై సభను విజయవంతం చేయాలని కుకునూరుపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిన్నరాజీగాని కిషన్ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని కొనాయిపల్లి గ్రామంలో వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు తో సమావేశం నిర్వహించి ఈసందర్భంగా కిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు 6016 రూ, వృద్ధులకు ఒంటరి మహిళలకు 4000 రూ, పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పాటయి 20 నెలలు నడుస్తున్న వికలాంగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోతుందని వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 3నా గజ్వేల్ లో జరగబోయే వికలాంగుల సమావేశంలో మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు.కాబట్టి వృద్ధులు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బండారి మల్లేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే 'పల్లా' కీ కడవేరుగు లో పాలాభిషేకం

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో చేర్యాల పట్టణం నుండి కడవేరుగు,పెద్దరాజుపేట,నాగపురి ,శభాష్ గూడెం వరకు 13 %ఖమీ% రోడ్డును మంజూరు చేయించినటువంటి పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ఈరోజు కడవెరుగు గ్రామంలో ఎంపీటీసీ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, స్వీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా వేచి చూస్తున్న రోడ్డు మరమ్మతును శాంక్షన్ చేయించిన పల్లాకు కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సిద్ధులు, గ్రామ యువజన నాయకులు, సత్యనారాయణ,



రఫీ, బాల నరసయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గూడెంలో నీలి నాలిక వ్యాధి టీకాల పంపిణీ

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో నీలి నాలిక వ్యాధి టీకా కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పశు వైద్యధికారి విశ్వ చైతన్య ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది మేకలకు, గొర్రెలకు టీకాలను వేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ...నీలి నాలిక ఒక వైరల్ వ్యాధి అని అన్నారు. ఇది ముఖ్యంగా వర్షాకాలంలో కనిపించే మశకాల ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధిని నిరోధించేందుకు టీకాలు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం అన్నారు. ఈ టీకా కార్యక్రమాన్ని ఆగస్టు 8 వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మేకలు గొర్రెల పెంపకం దారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది బాబూలాల్, గొర్రెల పెంపకం దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రోడ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లాకు ధన్యవాదాలు

మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామం నుండి కొండాపూర్ గ్రామం వరకు రోడ్లు మంజూరు చేయించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం మద్దూర్ లో వారు విలేకరుల తో మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండలంలోని గ్రామాలలో రోడ్లు మంజూరు చేయించేందుకు గతంలో సంబంధిత శాఖల మంత్రులను కలిసి రోడ్లు మంజూరు చేయించాలని చేసిన విజ్ఞప్తి మే-రకు ఈరోజు రోడ్లు మంజూరు అయ్యాయని వారు అన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి వెంట మద్దూరు మాజీ మండల అధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, దూల్మిట్ట మండల నాయకులు చొప్పరి సాగర్ తదితరులు ఉన్నారు.



# అర్ధరాత్రి వసతిగృహాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- విద్యార్థుల వసతులపై ఆరా**





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పాపన్నపేట మండలం కొత్తపల్లి ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని అదనపు కలెక్టర్ నగేష్ రాత్రి 9 గంటల సమయంలో ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పరిస్థితి గృహంలో విద్యార్థులతో మమేకమై వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయి, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, అనే విషయాలను స్వయంగా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు .కార్పొరేట్ స్థాయి ధీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి. గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందుతున్నాయని మంచిగా చదువుకుని సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా అదరపు కలెక్టర్ ఆకాంక్షించారు.

# చింటూ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



సదాశివపేట మండలం నంది కంది గ్రామంలో శుక్రవారం టిజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు మరియు సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన్న గారు సహకారంతో చింటూ గౌడ్ ఆధ్వర్యంలో వడ్ల కళావతి గారి ఇంటి భూమి పూజ చేయడం జరిగింది.ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఆరు నెలల్లో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు ఎమ్. శ్రీనివాస్. ఎమ్. వరప్రసాద్ జి. ఏ వన్ జి. దుర్గాబాయి జి. అనిల్ వై. జనార్ధన్ బి. దిలీప్ జి .సురేష్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# సదాశివపేటలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం లోని సంతోషిమాత అమ్మవారికి శ్రావణ మాసం రెండో శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నరేష్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఒడిబియ్యం మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

# ధర్మం కోసమే "జానహిత"

**- మీనాక్షి నటరాజన్ కు ఘన స్వాగతం - అంబేద్కర్ కు ఘన నివాళులు - వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు**

అందోల్ మేజర్ న్యూస్: ధర్మం కోసమే జానహిత పాదయాత్ర కొనసాగుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర శుక్రవారం సాయంత్రం అందోలు నియోజకవర్గంలో ప్రారంభమైంది. పాదయాత్రకు విచ్చేస్తున్న మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌లను సంగుపేట చౌరస్తా వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సీ.దామోదర్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జోగిపేట పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద



ఏర్పాటుచేసిన కర్నాల్ మీటింగ్ లో ఆమె మాట్లాడుతూ నఫరత్ కి బజార్ మే మొహొబాత్ కీ దుకాణ్ అనే నినాదంతోనే జానహిత పాదయాత్ర చేస్తున్నట్లు ఆమె అన్నారు.

**యాత్ర ఇలా కొనసాగింది......** సంగుపేట వద్ద పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయగా, పార్టీ నాయకులు జాతీయ గేయాన్ని అలపించి, జనహిత పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రకు వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో జన సందోహం మధ్య జై కాంగ్రెస్... జై జై కాంగ్రెస్... జై సోనియా




గాంధీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ముందుకు కదిలారు. దారి పొడవునా వారి పాదయాత్రకు సాగుతం పలికేందుకు పెద్ద ఎత్తున భారీ సైజుల్లో ఫ్లెక్సీలు, కటౌట్లు, హైడ్రోజన్ బెలూన్ లు ఏర్పాటు చేశారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన, ప్రస్తుతం చేపడుతున్న పథకాలను వివరిస్తున్న డీజే పాటలు అలరించాయి. ఈ పాటలకు కొందరు కార్యకర్తలకు నృత్యాలు చేసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. దారిపొడవునా పెద్ద ఎత్తున బాణాసంచాలను కాల్చారు. సంగుపేట నుంచి ప్రారంభమైన పాదయాత్ర జోగిపేట వరకు ఆమె ప్రజలకు అభివాదం చేసుకుంటూ యాత్రను కొనసాగించారు. ఈ పాదయాత్రలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయ-ణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనర్సింహ, సీనియర్ నాయకులు గాలి అనిల్‌కుమార్,విజయరెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, ఇందిరా శోభన్, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ రాములు, డేవిడ్, మాజీ కౌన్సిలర్లు ఎస్.సురేందర్‌గౌడ్, రంగ సురేష్, ఎ.చిట్టిబాబు, పి.ప్రవీణ్, డాకూరి శంకర్, నాని నాగరాజ్, దుర్గేష్, చందర్, లక్ష్మణ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## : బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు శుక్రవారం 61వ రోజుకు చేరుకున్నాయి. ఫ్రైడే, డ్రై డే కార్యక్రమంలో భాగంగా కమిషనర్ బి.కిషన్ వైద్య అధికారుల బృందం పలు వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులకు పరిశుభ్రత అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పిస్తూ ప్రతి శుక్రవారం ఫ్రైడే, డ్రై డే పాటించాలని సూచించారు. ఇంట్లోని డ్రమ్ములు నీరు నిలిచే ప్రదేశాలను పరిశుభ్రం చేసుకోవాలనీ లేనిపక్షంలో సీజనల్ వ్యాధులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. వ్యాధులకు దూరంగా ఉండాలంటే తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం జియో ట్యాగింగ్ ప్రక్రియలో భాగంగా భవనాల కొలతల నమోదు కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. పరిశుభ్రత ఆరోగ్యాల పట్ల చేపడుతున్న ప్రణాళికా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీని ఆరోగ్య మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వైద్య అధికారులు, సిబ్బంది ఆశా వర్కర్లు, స్థానిక మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ రికగ్నిషన్ తో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని తపాలా కార్యాలయాల్లో పింఛన్లను లబ్ధిదారులకు ఫేస్ రికగ్నిషన్ విధానంలో అందజేస్తున్నారు. శుక్రవారం జిన్నారం తపాలా కార్యాలయ అధికారులు స్థానిక పంచాయతీ కార్యాలయంలో పింఛన్ లబ్ధిదారులకు ముఖచిత్రాన్ని యంత్రం సహాయంతో గుర్తించిన తర్వాతే నగదును చేతికి అందించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ మే-రకు తపాలా సిబ్బంది మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. బోగస్ లబ్ధిదారుల ఏరివేతకు ఈ నూతన సాంకేతికతను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఇకపై ఈ ప్రక్రియ ద్వారానే లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తపాలా కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండలం ,పోతుల బొగుడ మోడల్ స్కూల్ మరియు కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని పోతుల బొగడ మోడల్ స్కూల్ , కళాశాలలో, ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ ఎం దీనా తెలియజేసినారు. విద్యార్థులు వారి విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కాగలరని కోరినారు .సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 7569382704.

# ఇందిరమ్మ ఇంటికి మేము అర్హులము కాదా



కోల్చారం మేజర్ న్యూస్ సూర్య : మెదక్ జిల్లా కొల్చారం మండలం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ప్రకటించింది. కానీ కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేము చెప్పిన వారికే ఇల్లు ఇప్పిస్తాం అంటూ ఒంటెద్దు పోకడ పోతున్నారు. గ్రామానికి చెందిన కన్నెబోయిన వినోద మాట్లాడుతూ మా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయినాడని తనకు ముగ్గురు పిల్లలు అని గత ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కూలిపోవడంతో బతుకుదెరువు కోసం హైదరాబాదు వెళ్లి కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇంకా ఎన్నేళ్లు పట్నం బతుకు బ్రతకగలం మాకు వ్యవసాయం ఆస్తిపాస్తులు ఏమీ లేవు ప్రభుత్వం పక్కా ఇల్లు ఇస్తుంది అంటే దరఖాస్తు పెట్టుకున్నాం ఇటీవల పంచాయతీ కార్యాలయంలో ప్రకటించిన జాబితాలో పేరు వచ్చింది. కానీ మాకు ఇల్లు రాకుండా అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీలోని కొంతమంది మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరు.

# విద్యుత్ శాఖ ఉద్యోగ విరమణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్య శాఖ ఉద్యోగి పదఆత్మీయ సన్మాన కార్యక్రమం,,,,, శుక్రవారం నాడు జరిగిన ఫోర్మెన్ శ్రీ తమ్మలి రమేష్ పదవి విరమణ శుభాకాంక్షలు మెదక్ సర్కిల్ విద్యుత్ జిల్లా అధికారి నారాయణ నాయ్యక్ రిటైర్డ్ ఎస్ ఈ శంకర్, డి ఈ టెక్నికల్ శ్రీనివాస్, ఏ డి ఈ మోహనబాబు మరియు ఏ ఈ లు మహ్మదలి, దీనకర్, నవీన్, సంతోష్, నారాయణ, నావాజ్ మరియు ఈ ఆర్ వి కె ఎస్ జిల్లా సెక్రటరీ ఓరం సతయ్యనారాయం, మెదక్ డివిజన్ సెక్రటరీ ప్రతాపు రెడ్డి, ప్రజిడెంట్ ఆకుల నాగరాజు రీజినల్ పార్కింగ్ ప్రజిజంట్ శేఖర్, ఉస్మాన్, తోపికల్లి, కిరణ్, చంద్రమౌళి, బిక్షపత్తి, ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీశైలం, సందీప్, ప్రశాంత్, బాలయ్య అజీజ్, అయ్యిండ్ల వెంకటేష్, 1104 యూనియన్ నుండి జిల్లా ప్రజిడెంట్ ప్రసాద్ 327 యూనియన్ నుండి పరమేశ్వరప్ప అసోసియేషన్ నుండి వేణు, శ్రీశైలం, సంగయ్య, సతీష్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

## :పోలీస్ కమీషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆపరేషన్ ముస్కాన్ జూలై 1 నుండి 31 వరకు నెల రోజులపాటు నిర్వహించడం జరిగిందని పోలీస్ కమీషనర్ అనురాధ శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆపరేషన్ మ-ుస్కాన్ -%శ×% పోలీస్ అధికారులు సిబ్బంది ,జిల్లా , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్,, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో నెల రోజులపాటు రిస్క్యూ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.రిస్క్యూ ఆపరేషన్ లో (94) మందిలో మగ పిల్లలు 84, ఆడపిల్లలు 10 మంది, పిల్లలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, నేపాల్, బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు మరియు బంధువులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న యజమానులపై జిల్లాలో 27 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.రిస్క్యూ చేసిన వారిలో కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను మరియు బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందన్నారు.. బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై జిల్లాలో 27 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తీసుకోవడం జరుగుతుందన్నారు.



ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేసిన నోడల్ అధికారి సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, ప్రతిరోజు మానిటర్ చేయడం జరిగిందన్నారు. పోలీస్ అధికారులను సిబ్బందిని మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించారు.సంవత్సరం పొడవునా ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా బాల కార్మికులతో పనిచేయించినట్లు కనబడితే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# పదోన్నతులుబాధ్యతలనుపెంచుతాయి

## : పోలీస్ కమీషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఏఎస్ఐ నుండి ఎస్ఐగా ప్రమోషన్ పొందిన ఉమేష్,హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందిన సదయ్య శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు, ప్రమోషన్ పొందిన ఎస్ఐ ఏఎస్ఐ లను సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతలను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# చిన్న శంకరంపేట మండలంలో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ



## : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు.ఎన్ని ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన... అధిక ధరలకు యూరియాను అమ్మిన... చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ స్కూల్ రామంతపూర్ లో ప్రవేశాలకు దరఖాస్తు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని విద్యార్థుల కొరకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ లో 2025-26 విద్యా సం.ఎ లో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో (1) ప్రవేశం కొరకు ధరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అబివృద్ధి అధికారి విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతాపూర్ లో 2025-26 విద్యా సం|| లో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో (1) ప్రవేశం కొరకు ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లా యందు జిల్లా షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు విద్యార్థిని, విద్యార్థులు తేది: 01-06-2018 నుండి 31-05-2019 లోపు జన్మించిన వారై ఉండవలెను. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తు ఫారం నింపి రెండు ఫోటోలతో పాటు సంభంధిత తహశీల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి కులము, ఆదాయం, నివాస ధృవీకరణ సర్టిఫికేట్ మరియు పుట్టిన తేదీ దృవీకరణ పత్రంతో పాటు తల్లిదండ్రుల యొక్క సం.ఎ ఆదాయం గ్రామ పరిధిలో రూ.1,50,000/-మరియు పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విడిగా జతపరచవలెను.దరఖాస్తు ఫారములు జిల్లా ఎడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్ మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగలరు. ధరఖాస్తుల తేదీ: 08-08-2025, నాడు సాయంత్రం 5 గంటలోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయములో సమర్పించగలరు. జిల్లా కలెక్టర్ మెదక్ అధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మరియు ఎంపిక కమిటీ అధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును, కావున ఈ అవకాశమును విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగము చేసుకోగలరని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి తెలియజేయనైనది.

# జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బయలుదేరిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షి నటరాజ్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఉమ్మడి మెదక్ ఆందోల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రకు నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బయలుదేరిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ దిగంబర్ రెడ్డి న్యాయవాది సంగన్న మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి శంకర్ ముదిరాజ్ నర్సింలు మాజీ సర్పంచ్లు రాజు, రవి పాటిల్ సర్దార్ నాయక్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ అర్జున్ విజయ్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, పీర్ రెడ్డి, అశోక్ రావు పాటిల్, శివకుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- వెల్దుర్తి మండలం 385 నూతన రేషన్ కార్డులు, 1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు
- ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని వెల్దుర్తి మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు , రెవిన్యూ అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. వెల్దుర్తి మండలం 385 నూతన రేషన్ కార్డులు, 1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు.వెల్దుర్తి మండలం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు.ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని, లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.





నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రేషన్ కార్డు కుటుంబానికి గుర్తింపు అన్నారు, దీని ద్వారా బియ్యం తీసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలకు విద్యా, స్కాలర్షిప్, సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు ఇది ఉపయోగపడుతుందన్నారు.అనంతరం లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు కలెక్టర్ ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని భూమయ్య కాలనీ లో తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయ-ణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజరూ అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా





అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపిటిసిలు పండరి రెడ్డి, అర్జున్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి నర్సింలు, మున్సిపల్ అధికారులు వార్డ్ ఆఫీసర్లు, మరియు కాలనీ పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జి ప్లస్ త్రీ మోడల్ ఇండ్ల నిర్మాణానికి స్థలసేకరణ

# పనులు వేగవంతం చేయాలి

## టు బిహెచ్కె స్వాధీనం చేసుకోలేనివారికి మరోసారి నోటీసులు: పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లాలో జి ౦3 మోడల్ గృహ నిర్మాణానికి భూదాన్ భూముల గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలకు చెందిన రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయము లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలలో జి ౦3 మోడల్ గృహ నిర్మాణాల కోసం తాసిల్దార్ లు, తమ పరిధిలో భూదాన్ భూములను గుర్తించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి, మున్సిపల్ పరిపాలనా పరిధిలో ఉన్న స్లమ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివాసిస్తున్న ప్రజలకు సురక్షితమైన2 బిహెచ్కె గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 5956 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో 2 బిహెచ్కె గృహాల కోసం ఇప్పటికే 592 మందికి గృహాలు లబ్ధిదారులకు కేటాయించబడినప్పటికీ, కొన్ని కారణాల వల్లన మంజూరు అయిన ఇండ్లను వారు స్వాధీన పరుచుకోలేకపోయిన నేపథ్యంలో వారికి మరోసారి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక, గృహాలను ఇప్పటికీరంతో టూ బిహెచ్కె గృహ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2 బిహెచ్కె గృహ సముదాయాల నిర్వహణ బాధ్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ లకు ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆ సంఘాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు , పటాన్చెరువు నియోజకవర్గ



తహసీల్దార్లు ,మునిసిపల్ కమిషనర్లు ,జి హెచ్ ఏం సి అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు .

# పంచ (05) జ్యోతిర్లింగ దర్శన యాత్రకు

## - భారత్ గౌరవ ప్రత్యేక పర్యాటక రైలు

### - టూరిస్ట్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : తీర్థ యాత్రల కోసం భారత ప్రభుత్వం ప్రత్యేకమైన భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు ను ఏర్పాటు చేసిందని మెదక్ జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రముఖ పుణ్య క్షేత్రాలు దర్శించుకోవాలని టూరిస్ట్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ తెలిపారు..ఈ ట్రైన్ సికింద్రాబాద్ నుండి ఈ నెల 16 న బయలుదేరుతుందని చెప్పారు.. యాత్రికుల దర్శన ప్రదేశాల గురించి ఆయన వివరిస్తూ మహాకాళేశ్వర్ ఓంకారేశ్వర్ ,త్రయంబకేశ్వర్, భీమశంకర్ ,గ్రూష్టేశ్వర్ ఈ ఐదు జ్యోతిర్లింగాల దర్శనంతో పాటు పంచ జ్యోతిర్లింగాలు నుండి అంబేద్కర్ జన్మస్థానం వరకు కవర్ చేస్తుంది చెప్పారు.రైలు బయలుదేరి సమయం గురించి వివరిస్తూ 16వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి సికింద్రాబాద్ నుంచి కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, మద్గెడు, నాందేడ్ ,పూర్ణా మీదుగా ఉజ్జయిని ప్రయాణం కొనసాగుతుంది అన్నారు దీనికి గాను స్లీపర్ ఒక్కరికి 14,600,థర్డ్ ఏ సి 22,900 సెకండ్ ఏ సి 29,900 ఉన్నట్టు చెప్పారు.ప్రతి కోచ్ కు ఒక కెమెరా,సెక్యూరిటీ గార్డ్, టూరిస్ట్ మేనేజర్ ఉంటాడని పేర్కొన్నారు.
పర్యాటకులకు 09 రోజులుయాత్ర సమయంలో పర్యాటకులకు ఒక్కరికి ప్యాకేజీలో రోజుకు మూడు భోజనాలు వసతి పర్యాటక రవాణా సౌకర్యాలు మరియు ప్రతి భోగిలో ఐ ఆర్ సి టి సి సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.మెదక్ జిల్లా వాసులు ఈ అవకాశం తప్పకుండా వినియోగించుకోవాలని ఐ .ఆర్ సి టి సి. భావిస్తుందని తెలిపారు.మరింత సమాచారం కోసం వెబ్సైట్ www.irctc-tourism.com సెల్ నంబర్ -970136070,9281030740, 9281030749,9281030711,9281030726ఈ నెంబర్లకు సంప్రదించా లన్నారు.

# విష.. జ్వరాలు!

## అల్లాడిపోతున్న ప్రజలు

- ఆస్పత్రులకు పరుగులు - పల్లెలు, పట్టణాల్లో కూడా లోపించిన పారిశుధ్యం
- వర్షాల రాకతో దోమల విజృంభణ - మలేరియా, డెంగీ జ్వరాలతో ప్రజలకు తప్పని తిప్పలు - కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు
- దోమల నిరోధంలో కార్యాచరణ ప్రణాళిక, అమలు కీలకం



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వర్షాల రాక ప్రారంభం అయింది. దీంతో దోమలు కూడా తామరతంపరగా పెరిగిపోతున్నాయి. పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా పారిశుధ్యం లోపించడం దోమలకు వరంగా మారింది.
మురుగు కాలువలతో పాటు పంట కాలువలు సైతం మురుగుతో పూడుకుపోయి దోమల సంతానోత్పత్తి కేంద్రాలుగా మారిపోయాయి. దీంతో ప్రజలకు మలేరియా, డెంగీ తదితర ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయి. అలాగే నీరు కలుషితం కావడంతో జీర్ణకోశ వ్యాధులతో సైతం ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పల్లెలతో పాటు పట్టణాలు, మెదక్ నగరంలో కూడా ప్రధానంగా పారిశుధ్యంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పంచాయతీలు నిధులు లేవన్న సాకుతో పనులు ఆపుతుంటే పట్టణాల్లో కూడా ఏదో ఒక సాకుతో పారిశు ధ్యాన్ని సక్రమంగా పట్టించుకోవడం లేదు. ఇటు పారిశుధ్యం చక్కగా నిర్వహించడంతో పాటు అటు దోమల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తమను జ్వరాల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు...

# విచారణలో సంచలనం

● షాకింగ్ కామెంట్స్ చేసిన డాక్టర్ నమ్రత ● డాక్టర్ నమ్రతపై గోపాలపురం పోలీసులు ఐదు గంటల కస్టడీ విచారణ ● చైల్డ్ ట్రాఫికింగ్ ఆరోపణలపై మౌనం, తప్పు చేయలేదని వాదన ● ఏజెంట్లు, ఆశా వర్కర్ల డబ్బు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి ● విజయవాడ, వైజాగ్ బ్రాంచుల నుండి డాక్యుమెంట్స్ సేకరణ ప్రారంభం

సిటీబ్యూరో, ఆగస్టు 1: సృష్టి ఫర్టిలిటీ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో గోపాలపురం పోలీసులు బుధవారం ఆమెను దాదాపు ఐదు గంటల పాటు విచారించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ఆరోపణల నేపథ్యంలో ఈ విచారణ ముమ్మరంగా సాగింది. చైల్డ్ ట్రాఫికింగ్, సరోగసీ పేరుతో పిల్లల విక్రయాలు అనే తీవ్ర ఆరోపణలపై అడిగిన ప్రశ్నలకు డాక్టర్ నమ్రత తగిన సమాధానాలు ఇవ్వలేదు. చాలాసార్లు ఆమె నోరుమెదపక మౌనంగా ఉన్నట్టు సమాచారం. "తాను ఎలాంటి తప్పూ చేయలేదు" అనే సమాధానాన్ని మాత్రమే మళ్లీ మళ్లీ చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసులు ప్రస్తుతం డాక్టర్ నమ్రతతో పాటు, ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ఏజెంట్లు, %ూచీవీ%లు, ఆశా వర్కర్ల పాత్రను విచారిస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత మొత్తంలో డబ్బులు వసూలు చేశారని, ఎంత మంది పేద తల్లిదండ్రులకు పిలలను సరోగసీ పేరుతో విక్రయించారని తెలుసుకునేందుకు ప్రశ్నలు చేస్తున్నారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్కు సంబంధించిన విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ బ్రాంచీల పై పోలీసులు వివరాలను సేకరిస్తున్నారు. ఈ కేంద్రాల్లో ఇప్పటివరకు ఎంత మంది తల్లిదండ్రులు నమోదు చేసుకున్నారన్న దానిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ దంపతుల వివరాలు, వారితో నిర్వహించిన లావాదేవీలు, డబ్బుల పద్ధతులపై ఆధారాలు సేకరిస్తున్నారు. న్యాయవాదిగా ఉన్న డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ, ఈ కేసులో బాధిత తల్లిదండ్రులను బెదిరించినట్టు వచ్చిన ఆరోపణలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. బాధితుల పైనా, జయంత్ మానసిక ఒత్తిడిని కలిగించాడా లేదా అనే దానిపై స్పష్టత తీసుకొచ్చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కేసులో విచారణలో భాగంగా డాక్టర్ నమ్రత ఎలాంటి పశ్చాతాపం లేకుండా, "మేము పిల్లలను దత్తతకు అరేంజ్ చేసాం" అంటూ బహిరంగంగానే చెప్పినట్టు సమాచారం. ఈ వ్యాఖ్యలు ఆమెపై ఉన్న ఆరోపణలను మరింత బలపరిచే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరిన్ని ఆధారాలు వెలుగు చూసే అవకాశం ఉండగా, న్యాయపరంగా ఈ కేసు పెద్ద దిశగా మారబోతుందని అనిపిస్తోంది.

## నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించిన పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ విభాగం –హెచ్.ఏ.ఎల్.ప్రతినిధి బృందం





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్.ఏ.ఎల్.) నుంచి కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఏడుగురు మంది సభ్యుల ప్రతినిధి బృందం సి.ఎస్.ఆర్.ఇనిషియేటివ్‌కింద ఒక గొప్ప కారణంకోసం శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించారు. కేంద్ర పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్(సి.పి.ఎస్.యు.ఎస్)కోసం నోడల్ విభాగంగా పనిచేసే ఆర్థిక మంత్రిత్వ శాఖలోని పబ్లిక్ ఏంటర్ ప్రైజెస్ విభాగం ఆసుపత్రిని సందర్శించేందుకు ప్రత్యేకంగా హెచ్.ఏ.ఎల్.లతోకల్సి వచ్చారు. ఈ సందర్భంగా హెచ్.ఏ.ఎల్. బృందాన్ని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ప్రొ. డా. జి. విజయ్‌కుమార్ ప్రత్యేకంగా వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్, ప్రత్యేకంగా ఆసుపత్రికి హెచ్.ఎ.ఎల్. దానం చేసిన వైద్య పరికరాలను రోగులకు వైద్య చికిత్సలకోసం వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన విభాగాలను హెచ్.ఏ.ఎల్. బృందానికి చూయించారు. ఈ విభాగాల్లో బ్లడ్ బ్యాంక్,ఆపరేషన్ థియేటర్,పాథాలజీ ల్యాబ్,మెకనైజ్డ్ లాండ్రి వంటి విభాగాలను బృందం సందర్శించింది. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన వైద్య పరికరాల యంత్రాలు సమర్థవంతంగా ఉపయోగిస్తున్నట్లు బృందానికి ఆర్.ఎం.ఓ. డా. నరేందర్ నాయక్‌కు వివరించారు. అదేవిధంగా ఆపరేషన్ థియేటర్‌లోగల పరికరాలనుఅక్కడ డిప్యూటీ సి.ఎస్. డా. దామోదర్ వివరించారు. అనంతరం ఈ బృందం పాథాలజీ ల్యాబ్‌ను సందర్శించి, అక్కడ అన్ని పరికరాలను సరిగ్గా ఉపయోగించబడుతున్నాయో,లేదో పూర్తి గమనించి, అనంతరం వారంత ఎంతో సంతృప్తిని వ్యక్తంచేశారు. అక్కడినుంచి మెకనైజ్డ్ లాండ్రీనికూడ సందర్శించి, లాండ్రి కార్యకలాపాలను స్థాయి,సామర్థ్యం,దానం చేయబడిని నిధుల సమర్థవంతంగా ఉపయోగించడంపట్ల వారిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్.ఏ.ఎల్. తాజా పరికరాలనుకూడా దానం చేయడమేగాక, అబ్స్టెట్రిక్స్,గైనకాలజీ ఓ.పి.డి. భవన నిర్మాణానికికూడ తమవంతు సహకారం అందించింది. నిలోఫర్ ఆసుపత్రికి అధిక నాణ్యతగల పరికరాలను దానం చేసినందుకు డెలిగేట్స్ ప్రత్యేకంగా హెచ్.ఏ.ఎల్.ను ఎంతో ప్రశంసించారు. పేద,అట్టడుగు వర్గాల ప్రజలకు ఈ వైద్య పరికరాలవల్ల రోగులకు మరింత ఉచిత సేవలను అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందని బృందం తెలిపింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. విజయ్‌కుమార్ ప్రత్యేకంగా నిలోఫర్ ఆసుత్రికి హెచ్.ఏ.ఎల్. బందానికి ఎంతో ఉదారంగా సహకారం అందిస్తుననందుకు బృందానికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మైనంపల్లి హన్మంతరావు సహకారంతో బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభం : కాంగ్రెస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో రూ 90 లక్షల ఖర్చుతో కూడిన బాక్స్ డ్రైనేజీ పను లు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో మంజూరు కాబడి పనులు ప్రారంభమైనాయని కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతు ల వినోద్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ అన్నారు. స్థానికు లతో కలిసి ఈ పనులను పరిశీలిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ... హనుమాన్ నగర్ లో జరిగిన ఒక కార్యక్రమా నికి వచ్చిన మైనంపల్లి హన్మంతరావు ఈ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజల సమస్యలను విని, అతి త్వరలో ఈ పనిని తాను చేపిస్తా నని హామీనిచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మైనంపల్లి హన్మంతరావు బడ్జెట్ లో రూ 90 లక్షలు మంజూరు చేయించగా, నేడు ఈ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ నగర్ ప్రజలు, మైనంపల్లి హన్మంతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, దశ రథ్ రెడ్డి, భాస్కర్, శివాజీ, చందు, నరసింహ, మల్లేష్ ,పాండురంగచారి, జగధీష్, ముక్తార్, వినయ్ కుమార్,అభిలాష్, హరీష్, బసవ య్యా, రాణి, హనుమంతు, పద్మ, సుశీల, రాములమ్మ, వరలక్ష్మి, కళ్యాణి, ఉమా, భాను ,ప్రకాష్ ,భరత్ కుమార్, సిరాజ్, రాజ్ కుమార్ , ముత్యాలమ్మ, అనిత, జహీ రా, మమత, భరత్, యాదగిరి, శారద, మంగమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి నగర ఇంచార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డ్ ను అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలుపారు.

## గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివి నగర్ ప్రాథమిక క్యాంపస్‌లో శుక్రవారం గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెర్మనీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ అడిషనల్ డీసీపీ పి. సత్యనారాయణ, ప్రత్యేక అతిథిగా ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ గోల్డ్ మెడలిస్ట్ నందిని అగసారా, గౌరవ అతిథిగా చైర్మన్ పి. శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, స్వాగత ఉపన్యాసంతో కొనసాగింది. కొత్తగా నియమించబడిన నాయకులను ఆదర్శప్రాయంగా నడవాలని, సంస్థ విలువలను నిలబెట్టాలని తెలిపారు. అనంతరం హెడ్ బాయ్, హెడ్ గర్ల్, వారి డిప్యూటీలు, హౌస్ కెప్టెన్‌లకు ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్ కలిసి బ్యాడ్జ్‌లు, సాష్‌లను ప్రదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమంలో సయ్యద ఖురతుల్ అయెన్, యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ విద్యార్థుల మనోహరమైన నృత్య ప్రదర్శన, ఐక్యత, బలాన్ని ప్రదర్శిస్తూ ఆకట్టుకునే పిరమిడ్ షో ప్రేక్షకులను అలరించాయి.

## మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం లో నూతన రేషన్ కార్డుల పంపిణీ మహోత్సవ కార్యక్రమం కర్మన్ ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరుకాగా.. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి , కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , సుజాత నాయక్ , రావుల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ , కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి , తహసిల్దార్లు వేణుగోపాల్, జానకి గారు, డీఎస్ఓ వనజాత , జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుజాత లు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన

## - ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు

### - పుల్కల్ లో ఫర్టిలైజర్స్ పై రైతులు ఫిర్యాదులు ఇవ్వడంతో తనిఖీలు

పుల్కల్ మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పుల్కల్ లో ఫెర్టిలైజర్స్ యజమానులు రైతులకు మోసం చేసి డిఏపి మందు సంచులను ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని ఫిర్యాదులు రాగా ముమ్మరంగా తనిఖీలు చేసి ఎక్కువ రేటుకు అమ్ముతున్న వారికి నోటీసులు ఇచ్చి చదువు రాని రైతులకు మసాలా ఒక్క సంచి ఇచ్చి బిల్ బుక్ లో వేరే పేరు రాయడాన్ని పై విచారణ చేశారు రైతులకు అవగాహన చేయాలని మసాలా రేట్ల పట్టిక రైతులకు కనబడే విధంగా ఏరోజు రేటు ఆరోజు వేయాలని లేని ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని ఏడి రమాదేవి తెలిపారు లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ యందు పాత మసాలా ను కొత్తగా వచ్చే మసాలా రేట్ కు అమ్ముతున్నారని రైతులు తెలిపారు కొంతమందికి బిల్లు ఇవ్వకుండానే డబ్బులు తీసుకొని మందులు ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ అధికారి ఏడి రమాదేవికి రైతులు తెలిపారు నిన్నటి రోజు ఫిర్యాదు చేసిన రైతుల అభిప్రాయం తీసుకొని విచారణ చేసి సాయిరాం షాపుకు మేము ఇవ్వడం జరిగింది. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కచ్చితంగా షాపులను సీజ్ చేస్తామని ఫర్టిలైజర్ యజమానులకు ఏవో చైతన్య హెచ్చరించారు ఏదైనా అనుమానం కానీ రేట్లు ఎక్కువ అమ్మిన కాని మందులు పాతవి అమ్మిన డబ్బాలపై తేదీలు చూసుకొని కొనాలని రైతులకు తెలిపారు లక్ష్మీ వెంకటేశ్వర షాప్ యందు రైతులకు




అమ్మకూడని మందులను ఏవో పర్మిషన్ లేకుండా అమ్ముతున్నారని వాటిని విచారణ చేయాలని షాపులో కాకుండా ఇతర ప్రాంతాలలో పెట్టి దొంగతనంగా అమ్ముతున్నారని రైతులు తెలిపారు వాటిని కూడా విచారణ చేయాలని రైతులు కోరారు తెలియకుండా అమ్మితే వాటిని రైతు వేదికకు కానీ వ్యవసాయ అధికారి ఏవో కు కానీ ఫోన్ చేసి తెలిపి ఫిర్యాదు చేయొచ్చు అని ఏవో చైతన్య తెలిపారు. అగ్రోస్ షాపులో ఒక రేటుకు బదులు మందులు ఇంకో రేటు నచ్చిన వారికి మంచి మందులు నచ్చని వారికి పాత డేట్ లో ఉన్న మందులు ఇవ్వడం జరుగుతుందని రైతులు తెలిపారు పాత స్టాక్ మసాలాను కూడా అమ్ముతున్నారని రైతులు తెలిపారు.

## పబ్లిక్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరఖాస్తులకు ఆహ్వానం

### : జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్ లో 2025 - 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు3. బాలికలు3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరకాస్తులు కోరనైనదని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ బేగంపేట మరియు రామంతపూర్ పబ్లిక్ స్కూల్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామంతపూర్ లో 2025 - 26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు3. బాలికలు3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశాలపై ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లా యందు గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గిరిజన విద్యార్థుల దరఖాస్తు లు చేసుకోవాలని ప్రవేశాలపై నియమ నిబంధనలను తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు తేది :01-06-2018 నుండి 31-05-2019 లోపు జన్మించినవారై ఉండాలని, . ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము మరియు ఆదాయము నివాస దృవీకరణ సర్టిఫికేట్ మరియు విద్యార్థి పుట్టిన తేది దృవీకరణ పత్రమం-తో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ.1,50,000/-మరియు పట్టణ పరిదిలో రూ.2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు విధిగా జత పరచాలన్నారు. దరఖాస్తు ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, 2వ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 17 లో గల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగలరు. అని వివరించారు. దరఖాస్తులను తేది: 08-08-2025 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయములో స్వీకరిస్తామన్నారు. అదే విదంగా తేది : 12-08-2025 రోజున ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టర్ మెదక్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో మరియు ఎంపిక కమిటి ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును కావున ఈ అవకాశామును విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వి. నీలిమ తెలిపారు.

# దొంగల్లాగా వచ్చి కోదండ రామాలయాన్ని

## స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : మెదక్ పట్టణంలోని స్థానిక కోదండ రామాలయాన్ని ఎండోమెంట్ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి రామాలయానికి వచ్చి రామాలయంలోనికి దూసుకొచ్చి ఎవరికీ చెప్పకుండా దొంగల్లాగా వచ్చి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు దీనిని అడ్డుకోవడానికి స్థానిక మెదక్ రామ భక్తులు, గడ్డం శ్రీనివాస్ వారిని అడ్డుకోవడం జరిగింది మెదక్ పట్టణంలోని రామాలయంలో పూజా కార్యక్రమాలు ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిస్తున్న తరుణంలో ఈ గుడిపై ఎండోమెంట్ కన్ను పడటం బాధాకరం ఎండోమెంట్ ఆధీనంలో ఉన్నటువంటి చాలా గుడులలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోలేకపోతున్నాయి మరి ఇంత బ్రహ్మాండంగా జరుగుతున్నటువంటి రామాలయంలో ఎండోమెంట్ వారి అడ్డుకొని వారిని వెనక్కి పంపడం జరిగింది స్థానిక రామాలయం యొక్క స్థానిక రామాలయానికి స్థానిక ప్రజలం మేమే, స్థానిక రామాలయం యొక్క పూజా కార్యక్రమాలు, ఉత్సవాలు అన్నీ కూడా మేమే నిర్వహిస్తాం అని తెలియజేస్తున్నాము ఈ రాష్ట్ర ప్రభుత్వము రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వానికి ఆదాయం సరిపోతలేదని గుండెలలో నుంచి వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేయడానికి కంకణం కట్టుకొని మా మా హిందూ హిందువుల యొక్క గుళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి కుట్ర పన్నుతుంది ఈ



కుట్రను తిప్పికొడుతూ స్థానిక ప్రజలు కట్టు కలిసి ఎండోమెంట్ అధికారులను అక్కడ నుంచి తరలి వేయడం జరిగింది భవిష్యత్తులో కూడా అధికారులు మళ్ళీ ఇలాంటి ప్రయత్నాలు చేసే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతాం ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు మాయ శంకర్ ,నాయిని ప్రసాద్ ,చెన్నం రామచందర్ ,ఆలయ అధ్యక్షుడు బండ నరేందర్ , కృష్ణమూర్తి పంతులు , నరసింహారెడ్డి ,మేకల సాయిదీప్, రాహుల్ లింగరాజు, బుడ్డిఆంజనేయులు ,ఎం ఎల్ ఏ శీను, లోకబోయిన లోకేశ్, సుంకోజి రాజు, విటలేష్, బక్క వారి శివమరియు హిందూ బంధువులు శ్రీరామ భక్తులు బంధువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## రెవెన్యూ అధికారి స్వామి పటేల్ సేవలు అభినందనీయం

**రెవెన్యూ అధికారి బెండల స్వామిని సత్కరిస్తున్న డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్, అధికారులు**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : అల్వాల్ మున్సిపల్ సర్కిల్ లో రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్ గా మెదక్ పట్టణానికి బెండల స్వామి గత 40 సంవత్సరాలుగా అందించిన సేవలు అభినందనీయమని వక్తలు కొనియాడారు. రెవెన్యూ అధికారి స్వామి పదవీవిరమణ సందర్భంగా అల్వాల్ లో ఘనంగా వీడ్కోల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులను జీహెచ్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాల ఉద్యోగ ప్రయాణంలో పదవి విరమణగా పొందిన సూపరింటెండెంట్ బెండల స్వామి మున్సిపల్ తో పాటుగా జిహెచ్ఎంసీలో వివిధ హోదాలలో బాధ్యతాయుతంగా పనిచేసి అందరి మన్నలను పొందారన్నారు. డీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి లు స్వామిని భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి నారాయణ రావు, డిఈలు రఘు, ప్రశాంతి, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎస్ ప్రభాకర్, పిఓ మధుమోహన్, ఎంటమాలజిస్ట్ ఏఈ అనిల్ కుమార్, హర్టికల్చర్ అధికారి ప్రవీణ, జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది. వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డబ్బులు దొంగిలించి కత్తితో బెదిరించిన వ్యక్తికి 3 సంవత్సరాల జైలు శిక్ష

### - 1,000 రూపాయల జరిమానాలి : జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీ. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.యెస్. గారు మాట్లాడుతూ... సిల్వేరి విల్సన్ S/o జాన్ అనే వ్యక్తి 2024 లో మెదక్ టౌన్ లోని రామాలయం గుడిలో షేకులు అనే వ్యక్తి వద్ద నుండి డబ్బులు దొంగిలించి పారిపోతుండగా షేకులు గట్టిగ అరిచేను, అక్కడ ఉన్న భక్తులు అతనిని పట్టుకొనుటకు ప్రయత్నించగా విల్సన్ అనే వ్యక్తి కత్తి తో బెదిరించేను. అట్టి వ్యక్తి పై విచారణ జరిపి చట్టరీత్యా చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి అప్పటి సీఐ శ్రీ. దిలీప్ కుమార్ గారు కేసు నమోదు చేసి నేరస్థుడిని కోర్ట్ లో హాజరు పరుచగా ప్రస్తుత సీఐ శ్రీ. మహేష్ గారు సాక్షులను ప్రవేశపెట్టగా పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి. జి. నీలిమ గారు ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన సిల్వేరి విల్సన్ అనే నేరస్థుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1 ,000/-రూ జరిమానా విదించినారు.

**కేసు విచారణ అధికారులు:**

శ్రీ. టి వెంకటేష్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెషన్స్ కోర్ట్ మెదక్ జిల్లా.

లైసనింగ్ ఆఫీసర్: బి. విటల్ ఎస్ ఐ పి

జి.రవీందర్ గౌడ్

ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్: శ్రీ. ఎస్. దిలీప్ కుమార్ గారు సీఐ మెదక్ టౌన్



ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్: శ్రీ. మహేష్ గారు సీఐ మెదక్ టౌన్

సిడిఓ డి.రామయ్య పి సి- 378

# గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం

## : పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్

- గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు
- నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం
- ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులువినియోగించుకోవాలి

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెల లో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు



సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ



గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారుగొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో ఆకస్మికంగా తనిఖీలు

## : జిల్లా కలెక్టర్ హైమావతి

***(మొదటి పేజీ తరువాయి)*** ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించి రైతులకు అందించి ఎరువుల వివరాలను ఆరా తీశారు. కేంద్రంలో బోర్డుపై రోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని యజమాని మధు కి తెలిపారు. రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ రైతులకు భూమి ప్రకారము ఎరువుల అందజేయాలని ఇష్టానుసారంగా ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రికార్డు



రాయడంలో పలు సూచనలు చేశారు. గోదాంలో ఎరువులు పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ లో ఉన్న వివరాలకు మ్యాచ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మసీ రిజిస్ట్రీ ఎన్ని చేశారని ఆరా తీసి పూర్తిచేయాలని ఏఈఓ కి తెలిపారు. స్టాకు గోదాం లో ఎరువులు సేల్స్ రిజిస్టర్ పూర్తి సమాచారాన్ని తీసుకురావాలని ఏడిఏ కి తెలిపారూ. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 73 శాంక్షన్ కి 59 గ్రౌండింగ్



అయ్యాయని సెక్రటరీ తెలిపారు. నిర్మాణం లో కల్లూరు మంజుల, బండి పల్లి మానేవ్వ, బండిపల్లి రాజవ్వ, బండి పల్లి లక్ష్మీ ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేస్తే అంతే వేగంగా మీ అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. బేసిపేట్ పూర్తయినా కూడా పేమెంట్ రాలేదని లబ్ధిదారులు అడగగా, సెక్రటరీ బ్యాంక్ అకౌంట్ లో సాంకేతిక ప్రాబ్లం ఉందని, దానికి ఈ కేవైసీ చేసుకుంటే త్వరగా పేమెంట్ కి ఎలాంటి ఇబ్బంది కలగదని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ నిర్మాణాల వలన నిర్మాణం సామాగ్రి కి రేట్లు ఎక్కువ పెంచారని లబ్ధిదారులు తెలుపగా తాసిల్దార్, ఎంపీడీవో పలు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించి ధరలను స్థిరీకరణ చేయాల్సిందిగా ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి అవగాహన సమస్యల ద్వారా వచ్చిన దరఖాస్తులను డిస్పోజల్ ప్రక్రియను గూర్చి ఆరా తిశారు. భూ భారతి చట్టంలోనీ మార్గదర్శకాలు ప్రకారం దరఖాస్తుల పరిష్కారం వేగంగా పూర్తి చేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. మండలంలోని గుండారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించారు. ఉదయం 11.40 అయిన కూడా కూర మరియు అన్నం వండకుండా ఆలస్యం చేస్తున్నందున వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయలు తెస్తున్నారని సిబ్బంది లంచ్ సమయానికి పూర్తి అవుతుందని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. రోజు వారిగా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు ప్రకారం రైస్, కూరగాయలు వివిధ సరుకులు కొలత ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజన ప్రక్రియను పరిశీలించారు. హాజరైన విద్యార్థులకు సరిపడ కూర వండట్లేదని సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రోజు మానిటర్ చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం తప్పనిసరిగా ఉండాలని లేనియెడల సిబ్బందిని మార్చాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. మండలాధికారులైన తాసిల్దార్, ఏం పి డి ఓ, ఎంఈఓ, తలో కొన్ని స్కూళ్లను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ సౌజన్య, ఎంపీవో తదితరులు ఉన్నారు.

# సూర్య కథనానికి స్పందన

## : అసైన్మెంట్ భూముల అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధం

## సిపిఎం, బిజెపి, ప్రజాసంఘాల పోరాటం


సూర్య

10 Jul 2025 - Page 5

అసైన్మెంట్ భూముల అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధం?

ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ లక్ష్యం





కొండాపూర్ మండలంలోని మహ్మదాపూర్, తొగర్ పల్లి. ముని దేవుని పల్లి. గ్రామాల శివారుల్లోని అసైన్మెంట్ భూములను పరిశ్రమల ఏర్పాటు కోసం విక్రయించేందుకు ప్రభుత్వం చేసిన ప్రణాళికపై జూలై 10న సూర్య పత్రికలో ప్రచురించిన కథనంకి భారీ స్పందన వ్యక్తమైంది. ఈ కథనాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , జూలై 11న కలెక్టరుకు వినతి పత్రం సమర్పిస్తూ, రైతుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అదే రోజున ప్రజాసంఘాలు, సిపిఎం నాయకులు కలిసి తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం. ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వకముందే రైతుల భూములను ఎలా పరిశ్రమలకు కేటాయిస్తారు? అని. ప్రశ్నించారు

బిజెపి నాయకులు స్పందిస్తూ తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఆగస్టు 1న సిపిఎం జిల్లా నాయకులు మాణిక్యం మహ్మదాపూర్ గ్రామంలో పర్యటించి, అక్కడ సర్వే నెం. 22లో ఉన్న సుమారు 300 ఎకరాల భూమి గత దశాబ్ద కాలం నుండి రైతుల సాగుకు ఉపయోగపడుతోందని వెల్లడించారు. ఈ భూమిని బడా కంపెనీలకు అప్పగించాలన్న ప్రభుత్వ యత్నాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

"రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పూర్తి పరిహారం ఇవ్వాలి. ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించాలి. లేని పక్షంలో బలవంతంగా భూములు తీసుకుంటే ఊరుకోము" అంటూ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాజయ్య, బాబురావు, సుధాకర్, అమృతమ్మ, రమేష్, సంజీవులు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, విక్రమ్ తదితరులు పాల్గొన్నా ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఒకే స్వరం వినిపిస్తున్న వేళ, ప్రభుత్వం రైతుల హక్కులకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని ప్రజలు రైతుల కోరుతున్నారు.